# మహిళా ఓ మహిళా

స్త్రీ ఒంటరిగా అర్ధరాత్రి బయటకు వెళ్ళి క్షేమంగా తిరిగి వచ్చిన రోజున నిజమైన స్వాతంత్రం వచ్చినట్టే అని "గాంధీ మహాత్ముడు" అన్నాడు. కాని అర్ధరాత్రి మాట ఏమోగాని, పగలే స్త్రీ ఒంటరిగా రాలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుకు కారణం మగమహారాజులు వేసే కామెంట్స్. కామెంట్స్‌కి ఒక హద్దు అనేది ఉంటుంది. హద్దు దాటితే ఆడపిల్లలు ఎంతగా బాధపడతారో ఎవరికి అర్థం అవుతుంది. అసహ్యకరమైన కామెంట్స్‌తో మాకు ఎదురైన ఒక సంఘటనే ఇందుకు కారణం.

నేనూ, నా ఫ్రెండ్ కాలేజీ నుండి ఇంటికి వెడుతూ దారిలో మా ఫ్రెండ్ కేర్‌ఫ్రీ ప్యాకెట్ కొనాలని మెడికల్ షాప్‌కు రమ్మంది. షాప్ నుండి ఆ ప్యాకెట్ తీసుకువస్తున్న ఆ అమ్మాయిని ఇద్దరు అబ్బాయిలు— ఏవండీ ఆ బ్రెడ్ ఎంత అని అడిగారు. వెంటనే ప్రక్కనే ఉన్న అబ్బాయి బ్రెడ్ ధర నీకెందుకురా రేపు వాళ్ల ఇంటికి వెళ్ళ జామ్ కూడా పూసి ఇస్తుంది అని పెద్దగా నవ్వారు. ఆ రోజు నా ఫ్రెండ్ ఎంతగా బాధపడిందో, ఎంతగా ఏడ్చిందో నాకు తప్ప ఎవ్వరికీ తెలియదు. ఇంట్లో చెప్పాలన్నా చెప్పుకోలేని మాటలు అవి. నా ఫ్రెండ్‌ని అంతటితో వదలక మరుసటిరోజు ఏవండీ మీరు "రెడ్ ఇంక్ బాటిల్" పగలక ముందు రోజు, ఆ ప్యాకట్ కొంటారు కదూ. ఈ రోజు బాటిల్ పగిలిందా? అని అడిగారు.

'ఫ' చదువు సంస్కారం ఉన్నవాళ్లేనా ఈ మాటలు అనేది. దీని వల్ల ఓ ఆడపిల్ల చదువు ఆగిపోయి, ఇంట్లోనే భయంతో బిగుసుకుపోయి ఉందని ఎవరికి తెలుస్తుంది. వాళ్ల అమ్మాయి అకస్మాత్తుగా చదువుకోను, బయటకు వెళ్లను అనేసరికి కారణం ఏమిటి అని అడిగే ఆ తల్లితండ్రులకి సమాధానం ఏ విధంగా చెప్పాలి. తను ఏమి సమాధానం చెప్పాలో తోచక చదువంటే ఇంట్రెస్ట్ లేదని అబద్ధం చెప్పి, బయట మగమహారాజులకి భయపడి ఇంట్లో దాగిన నా ఫ్రెండ్ బాధను ఎవరు అర్థం చేసుకొంటారు. పగలే స్త్రీ మగవాళ్ల కామెంట్స్ ఎదుర్కొనలేక పోతుంటే, ఇక రాత్రిపూట క్షేమంగా ఇంటికెలా చేరుతుందండి. జీవితాంతం ఆడవాళ్లంతా మగవాళ్ల ఆగడాలకి తలవంచాల్సిందేనా? స్త్రీ స్వేచ్ఛ రాదా? వస్తే అది ఎప్పుడు? ఆ రోజు కోసం ఎదురు చూస్తూ...

— పాపినేని అనిత
వినుకొండ

# మూడో దశ

కాలేజీ నుండి బయటకు వస్తున్న భారతి దగ్గరకు వచ్చాడు భాస్కర్. అరగంట నుంచి అతను ఆమె కోసం బయట వెయిట్ చేస్తున్నాడు. భారతీ అని పిలిచాడు. హలో... భాస్కర్ ఏమిటి ఇక్కడ ఉన్నావు— నవ్వుగా అడిగింది భారతి. నీతో ఒక్క నిమిషం మాట్లాడాలి. ఏమిటి చెప్పు అన్నది భారతి? నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ఏం చేస్తున్నావు. మామూలుగా అడిగింది భారతి నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నాకు ఏమీ అర్థం కావటం లేదు. నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని చెబుతున్నాను సరే చెప్పు అన్నది భారతి. ఇంకేమిటి చెప్పేది ప్రేమిస్తున్నాని చెబుతున్నాముగా? అవును మరి చెప్పవే అంది భారతి. కొద్దిగా చిరుగు పించింది భాస్కర్‌కి. ఈ డొంక తిరుగుడు దేనికి. నన్ను ప్రేమిస్తున్నావా లేదా. సరే ప్రేమిస్తాను. ప్రేమించి ఏం చేయాలి అని అడిగింది భారతి. ప్రేమించిన తరవాత... నసిగాడు భాస్కర్. సినిమాలకు వెళ్ళాలి కదా అడిగింది భారతి. అవునవును అంటూ భాస్కర్ కళ్ళు మెరిసాయి. తర్వాత పార్కులకి అవునా చిలిపిగా అడిగింది భారతి. అవునవును తెగ సంబరపడి పోతూ అన్నాడు



భాస్కర్. ఆ తరువాత రూమ్ కి ఒక రోజు అంటూ ఆమె మాపులు ఒక చోట నిలిచాయి కరెక్ట్ కాని. ఒక రోజు కాదు రోజు రావాలి మారంగా అన్నాడు భాస్కర్. అలాగే కాని ఒక సందేశం. ఏమిటి ఆత్రుతగా అడిగాడు భాస్కర్. ప్రేమించడం అంటే ఇదా. ప్రేమించిన వాళ్ళంత ఇలాగే చేస్తుంటారా అని అడిగింది భారతి. అవును. మొదట సినిమాలు, ఆ తరువాత పార్కులు, ఆ తరవాత రూమ్‌లు అని పూర్తి చేసింది భారతి. యువార్ రైట్ భారతి. అంత తొందరగా చిక్కుతుందనుకోలేదు. అయితే ప్రస్తుతం నీ చెల్లెలు రోజా రెండోదశలో ఉందన్న మాట ఎంతో సింపుల్‌గా అన్న ఆ మాటలు భాస్కర్‌కి షాక్ కొట్టినం ఏమిటి నీవు మాట్లాడేది కోపంగా అడిగాడు భాస్కర్. అదిగో అటు చూడు. ఆషా పార్కు వైపు చూపించింది. ఓ జంట అటుగా వెళ్ళడం చూసాడు. ఆ జంటని చూడగానే భాస్కర్ మొఖం వాలిపోయింది. నీ చెల్లెలు ఎవరితోటో పార్కులోకి వెళుతుంది అంటే రెండో దశలో ఉందన్నమాట మూడో దశ దాటిన తరువాత అప్పుడు వచ్చి చెప్పు నీ ప్రేమ చరిత్ర గుడ్‌బై!

అంటూ వెళ్ళిపోయింది భారతి.

— ఎమ్. శ్రీనివాస్ జ్యోతి.